ఇనుగుర్తి అభివృద్ధికి రూ.2.64కోట్లు

ఎంపీ నిధుల నుంచి మంజూరు చేసిన రవిచంద్ర

ఇనుగుర్తి, ఫిబ్రవరి 5 : ఇనుగుర్తి మండల అభివృద్ధికి రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన ఎంపీ నిధులనుంచి రూ.2.64 కోట్లు మంజూరు చేశారని కేసముద్రం పీఏసీఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న సోమవారం తెలిపారు. మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నిర్మాణానికి రూ.25లక్షలు, స్కూల్ బిల్డింగ్ కోసం రూ.50లక్షలు, కమ్యూనిటీ హాల్, సాంస్కృతిక కేంద్రం నిర్మాణానికి రూ.60 లక్షలు, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణానికి రూ.50లక్షలు, క్రీడా మైదానానికి రూ.30లక్షలు, జిమ్ సామగ్రికి రూ.4.98 లక్షలు, గుండుచెరువు సమీపంలో పబ్లిక్‌పార్కు ఏర్పాటుకు రూ.4.98 లక్షలు, చిన్నముప్పారంలో గ్రామపంచాయతీ నిర్మాణానికి రూ.10లక్షలు, అభివృద్ధి పనులకు రూ.30లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు.

ట్రేడ్ లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలి

కేసముద్రం, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో దుకాణాలు ఏర్పాటు చేసి వ్యాపారం చేస్తున్న వారు తమ లైసెన్స్‌లను రెన్యువల్ చేసుకోవాలని డీఎల్‌పీవో గంగా భవాని తెలిపారు. సోమవారం ఆమె మండల కేంద్రంలోని దుకాణాల్లో తనిఖీ చేపట్టి మాట్లాడారు. దుకాణాలు ఏర్పాటు చేసి లైసెన్స్ తీసుకోనివారు వెంటనే తీసుకోవాలని, గడువు పూర్తయిన వారు వెంటనే రెన్యువల్ చేసుకోవాలని సూచించారు. ఎంపీవో ప్రసాద్‌రాజు, ఈవో అశోక్ ఉన్నారు.

బీజేపీ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ చేయాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ వెంటనే ఎస్సీ వర్గీకరణ చేయాలని ఎమ్మార్పీఎస్ దండోరా రాష్ట్ర అధికార ప్రతినిధి కోండ్ర ఎల్లయ్య డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని కేటీఆర్‌నగర్ కాలనీలో ఆయన మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ కోసం రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంపై ఒత్తిడి తేవాలన్నారు. ఈ నెల 8న మాదిగ మహిళా సమాఖ్య రాష్ట్ర సదస్సును సికింద్రాబాద్‌లో నిర హిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధారాణి, రాధ, అరుణ, కీర్తన, విజయ, కలమ్మ పాల్గొన్నారు.

బాలికల ఆత్మహత్యపై విచారణ చేపట్టాలి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహంలో పదో తరగతి విద్యార్థినులు భవ్యశ్రీ, వైష్ణవి మృతిపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని గిరిజన సామాజిక చైతన్య వేదిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ ప్రభుత్వాన్ని కోరారు. ఇద్దరు బాలికల ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకోవడంతోపాటు కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

తండాను పంచాయతీగా గుర్తించాలి

కురవి, ఫిబ్రవరి 5: మండలంలోని కంచర్లగూడెం తండాను నిబంధనల ప్రకారం ప్రత్యేక పంచాయతీగా ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు బాలూనాయక్ ఆధ్వర్యంలో తండావాసులు సోమవారం గ్రీవెన్స్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాలూనాయక్ మాట్లాడుతూ.. తండాలో 650 ఓట్లు ఉన్నాయని, నిబంధనల ప్రకారం తండాను జీపీగా ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా రేషన్ షాపు లేక తండావాసులు ఇబ్బందిపడుతున్నారని, వెంటనే ఏర్పాటు చేయాలని కోరారు.

సురక్షిత గ్రామాల కోసం కృషి చేయాలి

కొత్తగూడ, ఫిబ్రవరి 5 : సమస్యలు లేని సురక్షిత గ్రామాల కోసం అన్ని వర్గాల ప్రజలు కృషి చేయాలని కొత్తగూడ ఎస్సై నగేశ్ కోరారు. మండలకేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎఫ్ఎంఎం సోషల్ సర్వీస్ సొసైటీ, మై చాయిస్ ఆధ్వర్యంలో 'సురక్షిత గ్రామ కార్యక్రమం' బుక్‌లెట్స్‌ను సోమవారం ఆయన ఆవిష్కరించారు. అనంతరం మొండ్రాయి జీపీ ఆవరణలో పంచాయతీ కార్యదర్శి, అంగన్‌వాడీ టీచర్, ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఆటో డ్రైవర్లకు బుక్స్‌లెట్స్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎంఎం సంస్థ ఫీల్డ్ వలంటీర్ బెజ్జంకి ప్రభాకర్ పాల్గొన్నారు.

బుక్‌లెట్స్‌ను ఆవిష్కరిస్తున్న ఎస్సై నగేశ్

24/7 మానుకోటలోనే ఉంటా..

బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకుంటా..
మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకర్‌నాయక్, రాకేశ్‌రెడ్డి

మహబూబాబాద్, ఫిబ్రవరి 5 : మహబూబాబాద్‌లోని తన నివాసంలో 24/7 అందుబాటులో ఉంటానని, తనను ఇన్నాళ్లు ఆదరించిన పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటానని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని తన క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర నాయకుడు అనుగుల రాకేశ్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తాను మానుకోటను వదిలి వెళ్లానని కొందరు కావాలనే దుష్ప్రచారం చేస్తున్నారని, అలాంటి వాళ్లకు తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నానన్నారు. మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయకపోతే ఆ పార్టీని ప్రజల్లో ఎండగడతామని హెచ్చరించారు. బీఆర్ఎస్ కార్యకర్తలను కాపాడుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని, నిత్యం ప్రజల్లో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. రానున్న సర్పంచ్, ఎంపీటీసీల ఎన్నికల్లో మహబూబాబాద్ నియోజకవర్గం నుంచి అత్యధికంగా సీట్లు గెలిపించేందుకు శాయశక్తులా కృషి చేస్తానని వెల్లడించారు. ఏ ప్రభుత్వం ఉన్నా ప్రజలకు సేవ చేయడమే ప్రథమ లక్ష్యంగా పని చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు సూచించారు. అనంతరం పార్టీ సభ్యత్వం ఉన్న ముగ్గురు మృతి చెందగా, వారి కుటుంబాలకు రూ.2 లక్షల చొప్పున రూ.ఆరు లక్షల చెక్కులను శంకర్‌నాయక్ పంపిణీ చేశారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో యూత్ అధ్యక్షుడు యాళ్ల మురళీధర్‌రెడ్డి నేతృత్వంలో 16 వేల ఓట్లను గత ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎన్‌రోల్‌మెంట్ చేయించారని గుర్తు చేశారు. మురళీధర్‌రెడ్డిని ఆదర్శంగా తీసుకుని ప్రతి నాయకుడు మిగిలిన రెండు రోజుల్లో మరిన్ని ఎన్‌రోల్‌మెంట్ చేయించి, బీఆర్ఎస్‌కు ఓటు వేసేలా చూడాలని చెప్పారు.

ప్రశ్నించే గొంతుకను మండలికి పంపాలి

పార్టీ రాష్ట్ర నాయకుడు రాకేశ్‌రెడ్డి

ప్రజల పక్షాన ఉండి ప్రశ్నించే గొంతుకను శాసన మండలికి పంపాలని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు అనుగుల రాకేశ్‌రెడ్డి కోరారు. త్వరలో జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అధిష్ఠానం సూచించిన అభ్యర్థిని గెలిపించాలని పట్టభద్రులను కోరారు. గతంలో ఎమ్మెల్సీ ఎన్నికల కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారు సైతం మళ్లీ ఎన్‌రోల్‌మెంట్ చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ.ఫరీద్, రాష్ట్ర నాయకుడు ఊకంటి యాకూబ్‌రెడ్డి, యాళ్ల మురళీధర్‌రెడ్డి, మండల అధ్యక్షుడు తేళ్ల శ్రీనివాస్, గద్దె రవి, గోగుల రాజు, మార్నేని వెంకన్న, రఘు, ఎల్లి మల్లయ్య, బొనగిరి గంగాధర్, లూనావత్ అశోక్, మందుల రఘు పాల్గొన్నారు.

సన ఏజెన్సీని రద్దు చేయాలి

మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్, ఎంప్లాయ్‌మెంట్ అధికారిని సస్పెండ్ చేయాలి

మహబూబాబాద్, ఫిబ్రవరి 5 : మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో అడ్డదారిలో 74 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగాలను భర్తీ చేసిన సన ఏజెన్సీని తక్షణమే రద్దు చేయాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని మెడికల్ కాలేజీ గేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అక్రమంగా 74 మందికి ఉద్యోగాలు ఇచ్చిన మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, జిల్లా ఎంప్లాయ్‌మెంట్ అధికారిని వెంటనే సస్పెండ్ చేయాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ నాయకులు మాట్లాడుతూ.. ఎలాంటి నోటిఫికేషన్ లేకుండా 74 ఉద్యోగాలను భర్తీ చేయడం సరైన పద్ధతి కాదన్నారు. ఈ విషయంపై ఉన్నత స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. డిగ్రీలు పూర్తి చేసి ఉద్యోగాల కోసం యువత ఎదురుచూస్తుంటే, ఒక్కో ఉద్యోగాన్ని రూ.5 లక్షలకు అమ్ముకోవడమేంటని వారు ప్రశ్నించారు.

ఏజెన్సీని రద్దు చేస్తాం: ఎమ్మెల్యే

మహబూబాబాద్ మెడికల్ కాలేజీలో జౌట్‌సోర్సింగ్ ఉద్యోగాలను అడ్డదారిన భర్తీ చేసిన సన ఏజెన్సీని రద్దు చేస్తామని మ్మెల్యే భూక్యా మురళీనాయక్ స్పష్టం చేశారు. సోమవారం ఉదయం ఆయన జిల్లా వైద్యశాల, జిల్లా మెడికల్ కాలేజీని సందర్శించారు. మెడికల్ కాలేజీలో అక్రమంగా భర్తీ అయిన 74 ఉద్యోగాలపై మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపాల్ పద్మను అడిగి తెలుసుకున్నారు. కాలేజీ నుంచి తిరిగి వెళ్తున్న ఎమ్మెల్యే గేట్ వద్ద పీడీఎస్‌యూ నాయకులతో మాట్లాడారు. సన ఏజెన్సీని రద్దు చేయాలని, అక్రమంగా 74 ఉద్యోగాలను కేటాయించిన కాలేజీ ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, ఎంప్లాయ్‌మెంట్ అధికారి రామకృష్ణను సస్పెండ్ చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే సన ఏజెన్సీపై రాతపూర్వక ఫిర్యాదులు అందాయని, కచ్చితంగా ఏజెన్సీని రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ విషయమై మెడికల్ కాలేజీ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రిన్సిపాల్ పద్మ, ఏడీ రవీంద్రనాథ్‌ను వివరణ కోరగా.. నిబంధనల మేరకు 74 ఉద్యోగాలు భర్తీ అయ్యాయని తెలిపారు. ఆందోళన చేసిన వారిలో పీడీఎస్‌యూ నాయకులు బోనగిరి మధు, వసంత్, విజయ్, దిలీప్, వేణు, వినయ్ తదితరులు ఉన్నారు.

ఆందోళన చేస్తున్న పీడీఎస్‌యూ నాయకులు

గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వద్దు

■ విద్య, వైద్య, ఉపాధి రంగాలను మెరుగుపరుస్తాం ■ మండల సభలో ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

చిన్నగూడూరు, ఫిబ్రవరి 5: రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య రానివ్వొద్దని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రూనాయక్ అధికారులను ఆదేశించారు. సోమవారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ వల్లూరి పద్మావెంకటరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన మండల సభలో ఆయన మాట్లాడారు. విద్య, వైద్య, ఉపాధి రంగాలను మెరుగుపర్చడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. మిషన్ భగీరథ నీటిని ప్రతి రోజూ గ్రామాలకు అందజేయాలన్నారు. గ్రామాల్లో ప్రత్యేకాధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించాలన్నారు. అర్హులందరికీ ఆరు గ్యారెంటీలను అందజేస్తామన్నారు. ఆకేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణా, గ్రామాల్లో రేషన్ బియ్యం దందాను అరికట్టాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యదర్శులు తమ సమస్యలపై, పాత్రికేయులు ఇళ్ల స్థలాల కోసం ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. అనంతరం జయ్యారంలో కట్టమైసమ్మ, గంగమ్మ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహబూబ్‌అలీ, ఎంపీడీవో శ్యాంసుందర్, వైస్ ఎంపీపీ పిల్లి వీరన్న, కో ఆప్షన్ సభ్యులు మూసిన్ భేగ్, పశువైద్యాధికారి లక్ష్మి, ఏపీఎం పాపయ్య, విద్యుత్ ఏఈ నవ్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

మరిపెడ: ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యార్థులకు మెరుగైన బోధన అందిస్తామని డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రూనాయక్ అన్నారు. సోమవారం మండలంలోని వీరారం జిల్లా పరిషత్ పాఠశాలలో రూ.13.50లక్షలతో నిర్మించనున్న సైన్స్‌ల్యాబ్ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పెద్దమ్మతల్లి ఆలయంలో పూజలు చేశారు. మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి, ఓ యుగేందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, తాజొద్దీన్, అఫ్సర్, బొల్లం కొమురయ్య, రాములు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

కురవి, ఫిబ్రవరి 5 : కారు, ఆటో ఢీకొని ఆటోడ్రైవర్ మృతిచెందిన ఘటన సీరోలు మండలం కొత్తూరు(సీ)శివారు గుజిలితండా వద్ద ఆదివారం రాత్రి జరిగింది. ఎస్సై విజయ్‌రామ్‌కుమార్ కథనం ప్రకారం.. బాస్పంగి శ్రీకాంత్(28)ఆటోలో మహబూబాబాద్ నుంచి మరిపెడకు, వెన్నం వెంకటేశ్ కారులో మరిపెడ నుంచి మహబూబాబాద్‌కు వస్తున్నారు. గుజిలితండా సమీపంలో ఇరువురి వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో శ్రీకాంత్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మహబూబాబాద్ ఏరియా వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ముల్కలపల్లిలో మరొకరు..

డోర్నకల్: రోడ్డు ప్రమాదంలో ముల్కలపల్లి గ్రామ వాసి మృతి చెందిన ఘటన సోమవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. ముల్కలపల్లి గ్రామానికి చెందిన షేక్ జానీమియా(37) ఆదివారం రాత్రి ఖమ్మం రూరల్, కాచిరాజు గూడెం, వెంకటాయపాలెం గ్రామాల మార్గమధ్యలో బైక్ అదుపు తప్పి పడడంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు ఖమ్మం జిల్లాకు తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. అతడికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

ఉపాధి హామీ పనుల్లో అవినీతి

గార్ల, ఫిబ్రవరి 5: ఉపాధి పనుల్లో అవినీతి, అక్రమాలు జరిగినట్లు సామాజిక తనిఖీ ప్రజావేదికల్లో వెల్లడైంది. సోమవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో సామాజిక తనిఖీ ప్రజా వేదిక నిర్వహించారు. వైస్ ఎంపీపీ కట్టెబోయిన శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రజావేదిక అడిషనల్ డీఆర్‌డీవో శాంతకుమారి పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లకు రూ.వెయ్యి జరిమానా విధించారు. 20 గ్రామ పంచాయతీల్లో ఆరు కోట్ల ఉపాధి పనులు జరిగినట్లు వివరించారు. పనుల వివరాలు, నర్సరీల్లో మొక్కలు పెంపకం, మొక్కలు నాటడం, కాల్వలు మరమ్మతు, ఇతర పనుల నివేదికలను అధికారులు ప్రజా వేదిక ముందు ఉంచారు. 20 గ్రామ పంచాయతీల్లో జరిగిన రూ. 6 కోట్ల పనుల్లో రూ.5,33,835 అవినీతి జరిగిందని అధికారులు గుర్తించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవీందర్, విజిలెన్స్ ఆఫీసర్ అంబుర్, ఎంపీవో రజిని, సుజాన్ స్వరూప్, ఏఈ కిశోర్, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిసెంట్లు పాల్గొన్నారు.

ప్రజా వేదికలో మాట్లాడుతున్న విజిలెన్స్ అధికారిణి అంబుర్

సమస్యలు పరిష్కరించాలి

తొర్రూరు, ఫిబ్రవరి 5: రాష్ట్ర సుమారు 13వేల గ్రామ పంచాయతీల్లో 60 వేల మంది పంచాయతీ కార్మికులు ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్(ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు పొడ్యా బీకు అన్నారు. సోమవారం రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంపీడీవో కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. 12న కలెక్టరేట్ ఎదుట జరిగే నిరసన కార్యక్రమానికి జీపీ కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికుల మండల అధ్యక్షుడు గుండాల సోమనర్సయ్య, యాకన్న, రాము, దేవేందర్, వంశీ, విష్ణు, యాకయ్య పాల్గొన్నారు.

8 తులాల బంగారం అపహరణ

నర్సింహులపేట, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలో ఆదివారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఓ ఇంట్లో చొరబడిన దొంగలు 8 తులాల బంగారాన్ని అపహరించారు. ఎస్సై సతీశ్, స్థానికుల కథనం ప్రకారం.. వేముల ప్రభాకర్‌రెడ్డి 15 రోజుల క్రితం బంధువుల ఇంటికి వెళ్లాడు. ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు తాళం పగులగొట్టి ఇంట్లో చొరబడి రెండు బీరువాల్లోని కాగితాలు, దుస్తువులను చిందరవందరగా పడేశారు. ఇంట్లో ఉన్న లాకర్‌ను ఎత్తుకెళ్లారు. అందులో ఎనిమిది తులాల బంగారు వస్తువులు ఉన్నట్లు ప్రభాకర్‌రెడ్డి తెలిపాడు. సోమవారం ఉదయం పనిమనిషి యాకయ్య రోజులాగే వచ్చేసరికి ఇంటి తాళం పగులగొట్టి ఉండడంతో ప్రభాకర్‌రెడ్డికి సమాచారం అందించాడు. ప్రభాకర్‌రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించాలి

కురవి, ఫిబ్రవరి 5 : లంబాడా గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను గిరిజనులు ఘనంగా నిర్వహించాలని సేవాలాల్ సేన నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా నరేశ్‌నాయక్ కోరారు. సోమవారం ఆయన మండల కేంద్రంలో జయంతి వేడుకల కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. భూక్యా మల్సూర్, కోటేశ్, బాదావత్ శీను, గుగులోత్ పవన్, కుమార్, రాజన్, గుగులోతు లక్ష్మి, బావుసింగ్ పాల్గొన్నారు.

టాలెంట్ టెస్ట్‌ను విజయవంతం చేయాలి

తొర్రూరు, ఫిబ్రవరి 5: ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఈ నెల 9,10 తేదీల్లో నిర్వహించనున్న పదో తరగతి టాలెంట్ టెస్ట్‌ను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా అధ్యక్షుడు పీ మధు కోరారు. సోమవారం మండలంలోని గుర్తూరు మోడల్ స్కూల్, అమ్మాపురం, తొర్రూరు ప్రభుత్వ పాఠశాలలో ప్రచారం నిర్వహించారు. ఈ టెస్ట్ విద్యార్థులకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. మండల కార్యదర్శి అమీర్, నాయకులు వినయ్ , మహేశ్, ప్రవీణ్, ప్రణీత్ పాల్గొన్నారు.

విద్యార్థులకు అభినందనలు

డోర్నకల్, ఫిబ్రవరి 5 : చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్టులో జిల్లా స్థాయిలో ద్వితీయ బహుమతి అందుకున్న ముల్కలపల్లి జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు గోపిచంద్, అనిల్‌కుమార్, వంశీధర్‌ను సోమవారం హెచ్ఎం రుక్మాంగధరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయులు అరుణ, రమాదేవి, కుసుమ నాగేశ్వరరావు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, DARAM PURNA CHANDRA RAO, S/o. Ramanaiah, R/o. 1-110/1, Opp. High School, Parvathagiri, Warangal Dist., TS. Changed My Name as DARAM POORNA CHANDAR, S/o. Daram Ramanaiah. NT-311524

★I, MYSARUP LIVING WATER, S/o. Edward, R/o. 1-6-53/2, Gummunur, Mahabubabad, District TS. Changed My Name as MAYASARAPU LIVING WATER, S/o. Mayasarapu Edward. NT-311524

★I, GAREPELLI KALPANA, W/o. Venkateshwarlu, R/o. 5-2-55/4, Venkateshwara Bazar, Mahabubabad District, TS. Changed My Name as GARREPALLI KALPANA, W/o. Garrepalli Venkateshwarlu. NT-311524

★I, GAREPELLI VENKATESHWARLU, S/o. Venkaiah, R/o. 5-2-55/4, Venkateshwara Bazar, Mahabubabad District, TS. Changed My Name as GARREPALLI VENKATESHWARLU, S/o. Garrepalli Venkaiah. NT-311524

WANTED

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073. NT-319429

WANTED HOSPITAL STAFF

★GNM నర్సులు, Lab Technicians అనుభవం గలవారు మరియు ఆయమ్మలు కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2pm NTW-0344

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618 9182777213
WARANAGAL 9182777556 9182777557 9182777558
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777554
JANGAON - 9182777565

జువైనల్ హోమ్‌కు బాలుడి అప్పగింత

నెల్లికుదురు, ఫిబ్రవరి 5: బాలిక ఆత్మహత్యకు కారకుడైన బాలుడిని జువైనల్ హోమ్‌కు అప్పగించినట్లు ఎస్సై క్రాంతికిరణ్ తెలిపారు. మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలుడు ఇనుగుర్తి మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికకు అసభ్యకరమైన మెసేజ్‌లు పంపడంతో మనస్తాపం చెంది గతనెల 28 పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ మృతి చెందింది. బాలిక మృతికి కారకుడైన బాలుడిని సోమవారం వరంగల్‌లోని జువైనల్ హోమ్‌కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

తాగునీటి సమస్య ఉండొద్దు

మరిపెడ, ఫిబ్రవరి 5 : వేసవి కాలంలో గ్రామాల్లో తాగునీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ గుగులోత్ అరుణారాంబాబు సంబంధిత అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో ధన్‌సింగ్‌తో కలిసి ఆమె ప్రత్యేక అధికారుల సమీక్ష నిర్వహించారు. ప్రత్యేక అధికారులు వేసవిలో తాగునీటి ఎద్దడి రాకుండా తగు ఏర్పాట్లు చేయాలన్నారు.

మాజీ సర్పంచ్‌కు సన్మానం

డోర్నకల్, ఫిబ్రవరి 5 : మండలంలోని జోగ్య తండా గ్రామ మాజీ సర్పంచ్ అంగోత్ సరోజ, పాలక వర్గం వీడ్కోలు కార్యక్రమం సోమవారం తండాలో నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ వెంకటరెడ్డి మాట్లాడుతూ...జోగ్య తండా గ్రామ అభివృద్ధికి సర్పంచ్ సరోజ ఎంతో కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చలపతిరావు, మాజీ ఉప సర్పంచ్ శ్రీను, పెరుమాండ్ల సంకీస మాజీ సర్పంచ్ బొబ్బ లక్ష్మి, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల శ్రీనివాస్ యాదవ్, కాసం శేఖర్, అంగోత్ వెంకన్న, వెంకటరెడ్డి పాల్గొన్నారు.

తొర్రూరు డిపో నుంచి మేడారానికి 186 బస్సులు

డీఎం విశ్వనాథం



వివరాలు వెల్లడిస్తున్న డీఎం విశ్వనాథం

తొర్రూరు, ఫిబ్రవరి 5: మేడారం జాతరకు ఈ నెల 18 నుంచి 25 వరకు తొర్రూరు డిపో నుంచి 186 బస్సులను ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ విశ్వనాథం తెలిపారు. సోమవారం డిపో ఆవరణలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తొర్రూరు బస్టాండ్ కేంద్రంగా 156 బస్సులు, వర్ధన్నపేట బస్టాండ్ కేంద్రంగా 30 బస్సులు నిరంతరం మేడారానికి భక్తులను సురక్షితంగా తీసుకువెళ్లేలా ఏర్పాట్లు చేశామన్నారు. మహాలక్ష్మి పథకం కారణంగా గతంలో కంటే 20శాతం అదనంగా బస్సులను కేటాయించామన్నారు. తొర్రూరు బస్టాండ్‌లో రెండు టికెట్ జారీ కేంద్రాలు, వర్ధన్నపేటలో ఒక కేంద్రా న్ని ఏర్పాటు చేశామని, తొర్రూరు నుంచి వయా వర్ధన్నపేట, ములుగు క్రాస్‌రోడ్డు మీదుగా బస్సులు మేడారానికి చేరుకుంటాయన్నారు. తొర్రూరు నుంచి వెళ్లే వారికి పెద్దలకు రూ.350, పిల్లలకు రూ.200, వర్ధన్నపేటనుంచి వెళ్లే వారికి పెద్దలకు రూ.300, పిల్లలకు రూ.160 టికెట్ ధర నిర్ణయించినట్లు చెప్పారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణం వర్తిస్తుందన్నారు. ఒక్కో బస్సుకు ఇద్దరు డ్రైవర్లను ఏర్పాటు చేశామని, ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా 55 మంది వలంటీర్లను నియమించామని చెప్పారు. అన్ని బస్సులకు ట్రాకింగ్ వ్యవస్థ ఏర్పాటు చేయడంతో ఎక్కడా బస్సుల రాకపోకల్లో ఆలస్యం లేకుండా సకాలంలో గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుందన్నారు. ఈ సమావేశంలో ఆర్టీసీ అధికారులు రజిత, విజయ్‌కుమార్, తిరుమల్‌రావు తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీ కొని ఒకరి మృతి

డోర్నకల్, ఫిబ్రవరి 5: రైలు ఢీకొని ఒకరు మృతి చెందిన ఘటన మహబూబాబాద్–గుండ్రాతి రైల్వేస్టేషన్ల మధ్య సోమవారం జరిగింది. జీఆర్పీ ఎస్సై సురేశ్ కథనం ప్రకారం.. గుండ్రాతిమడుగుకు చెందిన పోతుల వెంకన్న(60) రైలు పట్టాలపై ఉన్న గేదెను తోలుకొస్తుండగా రైలు ఢీకొట్టి అక్కడికక్కడే మృతిచెందాడు. వెంకన్న కొడుకు రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కేసీఆర్ ప్రభుత్వంలోనే తండాల అభివృద్ధి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5: కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే తండాలు అభివృద్ధి చెందాయని దామ్యాతండా సర్పంచ్ మీరాదామూ నాయక్ అన్నారు. సోమవారం జీపీ ఆవరణలో తండావాసుల ఆధ్వర్యంలో పదవీకాలం ముగిసిన సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డ్‌మెంబర్లను సన్మానించారు. మాజీ ఉప సర్పంచ్ కల్యాణిమోహన్, వార్డ్‌మెంబర్ వెంకన్న, రవి, ప్రమీల, కోఆప్షన్ మెంబర్స్ ప్రియాంకానవీన్ పాల్గొన్నారు.

క్యాన్సర్‌పై అవగాహన కలిగి ఉండాలి

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రాములు

తొర్రూరు, ఫిబ్రవరి 5: క్యాన్సర్‌పై విద్యార్థులు పెద్దలందరికీ అవగాహన కల్పించాలని తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బొలుగాని రాములు సూచించారు. సోమవారం ప్రభుత్వ డిగ్రీ కళాశాల జువాలజీ విభాగం, కళాశాల హెల్త్ క్లబ్ సంయుక్తంగా క్యాన్సర్ డేను పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగ తాగడం, మత్తు పదార్థాల వినియోగం, ఆహార నియమాలు పాటించకపోవడం వల్ల క్యాన్సర్ సోకే అవకాశం ఉందన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ బానోత్ రెడ్డి, ఐక్యూఏసీ కో–ఆర్డినేటర్ ఆడెపు వెంకటరమణ, అకాడమీ కోఆర్డినేటర్ డీ సునీత, హెల్త్ క్లబ్ కో–ఆర్డినేటర్, జువాలజీ విభాగ అధిపతి పీ రోహిణి, ఎగ్జామ్ బ్రాంచ్ ఇన్‌చార్జి రమేశ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

పర్యావరణ కాలుష్యాన్ని నివారిద్దాం

తొర్రూరు, ఫిబ్రవరి 5: పర్యావరణ కాలుష్యాన్ని నివారించేందుకు విద్యార్థులు కృషి చేయాలని చేయూత స్వచ్ఛంద సేవా ఎండీ రమేశ్ కోరారు. సోమవారం డివిజన్ కేంద్రంలోని వివిధ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో చేయూత స్వచ్ఛంద సేవా సంస్థ, ఐటీసీ, మారి ఆధ్వర్యంలో వావ్ ప్రాజెక్ట్ పరిధిలో విద్యార్థులకు పర్యావరణ కాలుష్యంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ శ్రీదేవి, రాష్ట్ర కో ఆర్డినేటర్ భాస్కరాచారి, పవన్‌కుమార్, ఫీల్డ్ కో ఆర్డినేటర్, ప్రతినిధులు సురేశ్, నాగరాజు, మహేశ్, కార్తీక్, ప్రధానోపాధ్యాయులు సత్తిరెడ్డి, రవికుమార్, మురళి, కృష్ణమూర్తి, యాక మధు. రవి, శ్రీనివాస్, శోభ పాల్గొన్నారు.

మామిడి రైతులకు అవగాహన

దంతాలపల్లి, ఫిబ్రవరి 5: మండల కేంద్రంలోని రైతు వేదికలో మామిడి రైతులకు ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉద్యాన శాస్త్రవేత్త రాంబాబు మాట్లాడుతూ.. రైతులు మామిడి పిండ, పూత దశలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి రాకేశ్, బేయర్ కంపెనీ మేనేజర్ సతీశ్, శాస్త్రవేత్త కిశోర్, రైతులు పాల్గొన్నారు.

విద్యారంగాన్ని నిర్లక్ష్యం చేస్తున్న ప్రభుత్వాలు

పెద్దవంగర, ఫిబ్రవరి 5 : విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని టీపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి సోమారపు ఐలయ్య అన్నారు. సోమవారం చిన్నవంగర గ్రామంలోని కేజీబీవీ పాఠశాల ఆవరణలో టీపీటీఎఫ్ మండల అధ్యక్షుడు చిక్కాల సతీశ్, సంఘం నాయకులతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. విద్యా రంగ, సామాజిక సమకాలిన పరిస్థితులపై ఉపాధ్యాయుల్లో చైతన్యం కల్పించేందుకు ఈ నెల 11,12 తేదీల్లో ఖమ్మంలో జరిగే టీపీటీఎఫ్ రాష్ట్ర ద్వితీయ విద్యా, వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యుగేందర్, సురేశ్, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, మురళి, వెంకటేశం, కేజీబీవీ పాఠశాల ఎస్‌వో స్రవంతి, సిబ్బంది స్రవంతి, సైదమ్మ, కల్యాణి, సరిత, శ్రీలత, సంధ్యారాణి, సత్యవతి పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘ నాయకులు

ప్రారంభమైన కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్

ఫలించిన ఎంపీ కవిత కృషి

మహబూబాబాద్ రూరల్, ఫిబ్రవరి 5 : రద్దయిన కొల్హాపూర్ ఎక్స్‌ప్రెస్ సోమవారం నుంచి తిరిగి ప్రారంభమైంది. ఈ రైలు పునరుద్ధరణ కోసం ఎంపీ కవిత ప్రత్యేక కృషి చేశారు. కర్నాటక రాష్ట్రంలోని బెల్గావి నుంచి ప్రారంభమయ్యే ఈ రైలు సికింద్రాబాద్, కాజీపేట, డోర్నకల్ మీదుగా భద్రాచలం వరకు చేరుతుంది. జనవరి 25న కలెక్టర్లతో జరిగిన దిశ సమావేశంలో పలువురు ప్రజా ప్రతినిధులు రైలు ప్రస్తావనను లేవనెత్తగా, స్పందించిన ఎంపీ కవిత కేంద్ర రైల్వే మంత్రి అశ్విన్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. స్పందించిన ఆయన రైలు పునరుద్ధరణకు రైల్వే అధికారులకు అనుమతినిచ్చారు.

జంపయ్యకు బిట్‌బిట్ అకాడమీ అవార్డు

ఇనుగుర్తి, ఫిబ్రవరి 5 : రాష్ట్రంలో సాహిత్యం, కళారంగంలో ఉత్తమ సేవలు అందించినందుకు బిట్ బిట్ డ్యాన్స్ అకాడమీ వారు ఏటా అందించే రాష్ట్ర ఉత్తమ గాన నట అవార్డు–2024కు ఇనుగుర్తి మండల కేంద్రానికి చెందిన పసునూరి జంపయ్య ఎంపిక య్యారు. గోదావరిఖనిలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో తెలంగాణ ధూం ధాం వ్యవస్థాపకుడు వంతడుపుల నాగరాజు జంపయ్యకు అవార్డు, ప్రశంసాపత్రాన్ని అందజేశారు.

ప్రశంసాపత్రం అందుకుంటున్న జంపయ్య